www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 23 మే 2023
5
చిత్తూరు

మూగజీవాలకు అండగా..

# 'సంచార పశు ఆరోగ్య సేవ'

**జిల్లాలో 14 సంచార వాహనాలతో వైద్యసేవలు**

డాక్టర్ వైఎస్ఆర్ సంచార పశు ఆరోగ్య సేవ వాహనాలను ప్రారంభిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి (ఫైల్ ఫోటో)

**ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:** గ్రామీణ ప్రాంతాలలో రైతులకు పాడి పంటలే ప్రధాన ఆదాయ వనరులు. వ్యవసాయానికి అనుబంధంగా పల్లెల్లో ఎక్కువ మంది రైతులు పశుపోషణే ఆధారంగా చేసుకొని జీవిస్తున్నారు. కానీ అలాంటి పశువులు వ్యాధుల భారిన పడినప్పుడు రైతుల ఆందోళన మాటల్లో చెప్పలేనిది. మనిషికి జబ్బు చేస్తే ఆసుపత్రికి తీసుకువెళ్ళడం లేదా వైద్యులను ఇంటికి పిలుపించుకోవడం చాలా సులువు. కానీ మూగజీవాలకు అది కష్టతరం, వ్యయప్రయాసలతో కూడిన పని. అంతే కాకుండా జాతీయ వ్యవసాయ కమీషన్ సిఫారసుల మేరకు ప్రతి 5000 పశువుల యూనిట్లకు ఒక పశువైద్యుడు అందుబాటులో ఉండాలి. కానీ ప్రస్తుతం అవసరమైన సంఖ్యలో పశు వైద్యశాలలు, పశువైద్యులు అందుబాటులో లేకపోవడంతో నాణ్యమైన పశువైద్యం అందించడం కష్టంగానే ఉంది. ఈ పరిస్థితులన్నింటినీ గమనించి, తమిళనాడు, తెలంగాణా, గుజరాత్ రాష్ట్రాల తరహాలో సంచార పశువైద్యశాలల ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. డాక్టర్ వైఎస్సార్ సంచార పశు ఆరోగ్య సేవ పేరుతో అందుబాటులోకి తెచ్చి గ్రామీణ ప్రాంతాలలో అధిక ఉత్పాదక శక్తి గల పశువులున్న పేద రైతులకు నాణ్యమైన పశువైద్యం అందుబాటులోకి తీసుకోచ్చారు.

సంచార పశు వైద్యశాలల ద్వారా పశు ఆరోగ్యసేవలతో పాటు అనారోగ్య పశువు ఉన్న చోటనే సత్వరమే పశువ్యాధి నిర్ధారణ చేసి, కచ్చితమైన నాణ్యమైన పశువైద్యం అందించడంతో పాటు, ఆయా ప్రాంతాలలో పశువ్యాధుల వాస్తి, నిర్మూలన వంటి అంశాలను అంచనా వేయడం జరుగుతోంది. వీటితో పాటు కత్రిమ గర్భోత్పత్తి సేవలు అందించడం జరుగుతుంది. సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పించడం, పశుయాజమాన్యంపై సూచనలు, సలహాలు ఇచ్చి రైతులకు అవగాహన కల్పించడం, మన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమపథకాల గురించి వివరించడం వంటి సేవలు కూడా అందిస్తున్నారు.

**టోలో ఫ్రీ నెంబర్ 1962..**

ఈ వాహనంలో ముగ్గురు సిబ్బంది ఉంటారు. పశు వైద్యుడు, వెటర్నరీ డిప్లొమా చేసిన సహాయకులు, డ్రైవర్ కం అటెండర్ ఉంటారు. అలాగే వాహనంతో పేడ సంబంధిత పరీక్షలు, రక్తసంబంధిత పరీక్షలు నిర్వహించేందుకు గాను మైక్రోస్కోప్ సౌకర్యం ఉన్న చిన్న ప్రయోగశాల, అవసరమైన మందులు, కత్రిమ గర్భధారణ సేవలు, పశువును వాహనంలోకి ఎక్కించేందుకు హైడ్రాలిక్ సౌకర్యం ఉండేలా ఏర్పాటు చేశారు. రాష్ట్రాన్ని పశుగణ రంగంలో దేశంలోనే ప్రథమ స్థానంలో ఉంచాలని, పశుపోషణను మరింత లాభసాటిగా మార్చాలని పశు పోషకులకు మరింత చేరువగా అత్యుత్తమ పశువైద్యసేవలు అందించాలని టోల్ ఫ్రీ నెంబర్ 1962తో పశువైద్య టెలిమెడిసిన్ సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. మూగజీవాలు తీవ్ర అనారోగ్యానికి గురైనప్పుడు 1962 టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి రైతు పేరు, గ్రామం, మండలం, పశువు అనారోగ్య సమస్య వివరించాలి. కాల్‌సెంటర్ నుంచి సమాచారం సంబంధింత జిల్లాలలోని సంచార పశువైద్య వాహనానికి చెందిన డాక్టర్‌కు చేరుతుంది. ఈ సమాచారం అందిన వెంటనే పశువైద్యుడు సంబంధిత ప్రాంతానికి వెళ్లి వైద్యసేవలు అందిస్తారు. అత్యవసర సమయాలలో పశు వైద్యనిపుణులు సంచార పశు వైద్య వాహనంలో వచ్చి పశువును పరిశీలించి వ్యాధినిర్ధారణ జరిపి తగు చికిత్స అందిస్తారు. అవసరమైతే హైడ్రాలిక్ లిఫ్ట్ సౌకర్యంతో పశువును వాహనంలోకి ఎక్కించి శస్త్ర చికిత్సను సైతం చేసే అవకాశం ఉంది. అవసరమైన పరిస్థితులలో దగ్గరలోని ఏరియా పశు వైద్యశాలకు, వెటర్నరీ పాలీక్లీనిక్‌లకు తరలించి పశువుకు సరైన వైద్యం అందించి ప్రాణాపాయం నుంచి రక్షించడం జరుగుతుంది. వైద్యం అందించిన పిమ్మట మరలా ఆ పశువు రైతు ఇంటికి ఉచితంగా చేర్చడం జరుగుతుంది.

**సంచార వాహనాలతో అందే సేవలు**

ప్రతి అంబులెన్స్‌లో ట్రావిస్‌తో పాటు వెయ్యికిలోల బరువున్న మూగజీవాన్ని తరలించేందుకు వీలుగా హైడ్రాలిక్ లిఫ్ట్ సౌకర్యం ఉంది. 20 రకాల పేడ సంబంధిత పరీక్షలు, 15 రకాల రక్త పరీక్షలు చేసేందుకు వీలుగా మైక్రో స్కోప్‌తో కూడిన లేబరేటరీ, ప్రాథమిక వైద్యసేవలతో పాటు సన్న జీవాలు, పెంపుడు జంతువులు, పక్షులకు సర్జరీలు చేసేందుకు వీలుగా సౌకర్యాలు ఉన్నాయి. అందుబాటులో సీజన్‌వారీగా అవసరమైన వ్యాక్సిన్లు, అన్ని రకాల మందులు, ప్రతి వాహనంలో పశు వైద్యుడు, వెటర్నరీ డిప్లమో చేసిన సహాయకుడు, డ్రైవర్ కమ్ అటెండర్ ఉంటారు.

చిత్తూరు జిల్లాలోని ఏడు శాసనసభ నియోజక వర్గాలలోని మారుమూల ప్రాంతాలలో ఉన్న పశుపోషకులకు సైతం రైతు గుమ్మం వద్దనే సత్వర, కచ్చితమైన, నాణ్యమైన పశు వైద్యం అందుతుంది. దీని ద్వారా వారి మూగజీవాలలో మరణాల శాతం తగ్గుతుంది. తద్వారా పశువుల ఆరోగ్యస్థితి మెరుగుపడి రాష్ట్ర పశుసంవర్ధకశాఖ అమలు చేసే వివిధ సంక్షేమ పథకాల ద్వారా పశుపోషణ అవసరాల అధిగమించి పశువులలో ఉత్పాదక శక్తి, ఉత్పత్తి పెరుగుతుంది. దీని వలన పశూత్పత్తులైన పాలు, పెరుగు, పాల ఉత్పత్తులు పెరిగి పశుపోషకుల సగటు ఆదాయం చేరుకూరడంతో పాటు వారి జీవన స్థాయి మెరుగు పడుతుంది. అంతేకాకుండా దీని వలన జాతీయ స్థూల సంపద పెరుగుదల కోసం డాక్టర్ వైఎస్ఆర్ పశుసంచార వాహన సేవలను రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతులకు అందుబాటులోకి తీసుకొచ్చింది.

**సంచార వైద్యసేవలు బాగున్నాయి**
**- విఘ్నేష్, తవణంపల్లి మండలం**

మా దూడకి ఆరోగ్యం బాగోలేదని 1962కి ఫోన్ చేశాం. ఫోన్ చేసిన పది నిమిషాలకి అంబులెన్స్ వచ్చి మా దూడకి వైద్య సిబ్బంది వైద్యం చేయడం జరిగింది. ప్రస్తుతం దూడ చాలా ఆరోగ్యంగా ఉంది. ఈ వాహనం పాడి పోషణ చేసే వారికి చాలా ఉపయోగకరంగా ఉన్నదన్నారు.

**పాడి రైతులకు అండగా..**
**- నగేష్ కుమార్, పుంగనూరు మండలం**

మూగ జీవాలకు అవసరమైన వైద్యసేవల నిమిత్తం ఈ వాహానాలను ప్రభుత్వం ఏర్పాటు చేయడం పాడి రైతులకు ఎంతో లాభదాయకం. ఈ వాహనంలో ఆధునిక సౌకర్యాలతో కూడిన అధునాతన వైద్యసేవలు పొందడం మా లాంటి పాడి రైతులందరికీ కొరకు ఈ వాహానాలను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉంది.

**జిల్లాలో 7,642 పశువులకు సేవలు**
**- డాక్టర్ ఎం.ప్రభాకర్, జిల్లా పశు సంవర్ధక శాఖ**

పశువులకు వైఎస్సార్ సంచార వాహనం ద్వారా వైద్యసేవలు అందించడం జరుగుతోంది. చిత్తూరు 1223, జీడినెల్లూరు 1202, కుప్పం 969, నగరి 1217, పలమనేరు 1574, పుంగనూరు 643, పూతలపట్టు 814లకు వైద్య సేవలు అందించాం.

**సంచార పశువైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి**
**- సగిలి షణ్మోహన్, జిల్లా కలెక్టర్**

డాక్టర్ వైఎస్ఆర్ సంచార పశువైద్యసేవా వాహనాలు జిల్లాలో నియోజకవర్గానికి రెండు చొప్పున 14 ఉన్నాయి. ఇవి అవసరమైన చోట పాడిపశువులకు అవసరమైన వైద్య సేవలను అందించేందుకు సమర్థవంతంగా పనిచేస్తున్నాయి. 1962 టోల్ ఫ్రీ నెంబర్‌కి పశు వైద్యసేవల నిమిత్తం ఫోన్ చేస్తే ఈ సంచార పశువైద్యవాహనం ద్వారా సేవలు పొందవచ్చు. ఈ సేవలను పాడి రైతులు ఉపయోగించుకోవాలి.

# వీఓఏల మెర్జింగ్ ఆపాలి

**మూడేళ్ల కాలపరిమితి రద్దు చేయాలి : యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు వాడ గంగరాజు**

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న వీఓఏలు

**ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:** రాష్ట్ర ప్రభుత్వం వీఓఏలను తొలగించడానికి వీఓఏలను మెర్జింగ్ చేయడం వెంటనే ఆపాలని సోమవారం కలెక్టరేట్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది. ఈ ధర్నాలో యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు వాడ గంగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలి అని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గంగా 27,000 మంది వీవోఏలను తొలగించడానికి గత నాలుగు సంవత్సరాలుగా ప్రయత్నాలు చేస్తూనే ఉందని అన్నారు. ప్రభుత్వ ప్రయత్నాలను ఎప్పటికప్పుడు పోరాటాలు చేసి తిప్పి కొట్టగలుగుతున్నా రాష్ట్రప్రభుత్వం మాత్రం వెనక్కి తగ్గకుండా సర్క్యులర్ 64ను తీసుకువచ్చి వీవోఏలను తొలగించే ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. గతంలో ఎక్కువ సంఘాలు ఉన్నాయని తక్కువ సంఘాలుగా విడగొట్టింది ప్రభుత్వమే, మరి ఇప్పుడు మాత్రం తక్కువ సంఘాలు ఉన్నాయని మెర్జింగ్ చేసి ఆ సంఘాల వీఓఏలను తొలగించడం దుర్మార్గమని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికారంలోకి వస్తే వీవోఏల అందరికీ కనీస వేతనాలు అమలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం 'ఏరు దాటే వరకు మల్లన్న -ఏరు దాటిన తర్వాత బోడి మల్లన్న' అన్న చందంగా ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని అన్నారు. పక్కనున్న తెలంగాణ ప్రభుత్వం వీవోఏలందరినీ పర్మినెంట్ చేస్తామని ప్రయత్నాలు చేస్తుంటే మన రాష్ట్ర ప్రభుత్వం తొలగించడం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలు, మూడు సంవత్సరాల కాలపరిమితి రద్దు చేయాలని, జెండర్ విధానాన్ని రద్దు చేయాలని, చదువుతో నిమిత్తం లేకుండా కొనసాగించాలని, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈసమస్యల పరిష్కారం చేయకపోతే దశలవారీగా పోరాటాలకు సిద్ధం చేస్తున్నామని హెచ్చరించారు. ధర్నా అనంతరం జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులుకి వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో వీవోఏల సంఘం జిల్లా అధ్యక్షులు జీను రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి పి.నాగరాజు, కోశాధికారి వసంత, జిల్లా నాయకులు శేషాద్రి, వీవోఏలు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో అవినీతి తిమింగలం

**తిరుపతిలో 5, చిత్తూరులో రెండు చోట్ల సోదాలు**

**ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:** చిత్తూరు పంచాయతీరాజ్‌లో విధులు నిర్వహిస్తున్న పంచాయతీరాజ్ డీఈ రుద్రరాజు రవికి చెందిన తిరుపతి నగరంలోని ఇంట్లో సోమవారం ఏసిబి అధికారులు దాడులు నిర్వహించారు. ఇతనికి సంబంధించిన మొత్తం ఐదు చోట్ల ఏసిబి దాడులు జరిగాయి. చిత్తూరులోని జైల్‌ఖానా స్ట్రీట్‌లోని ఆయన తల్లి నివాసంలో సోదాలు నిర్వహించి పలు కీలక పత్రాలు ఏసిబి అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అక్రమ క్వారీలు, ఇళ్ల స్థలాలు పత్రాలను కూడా స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. అలాగే ఇతనికి సంబంధించిన మొత్తం ఐదు చోట్ల ఏసిబి అధికారులకు అక్రమ ఆస్తులకు సంబంధించి పలు కీలపత్రాలు లభించాయి. ఏసిబి అధికారులు అడిషనల్ ఎస్పీ దేవప్రసాద్, సిఐలు ఈశ్వర్, తమిం అహ్మద్, వెంకట నాయుడు, సునీల్, మహమ్మద్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

డీఈ రుద్రరాజు రవి తల్లి నివాసంలో సోదాలు చేస్తున్న ఏసిబి అధికారులు

# స్పందనకు 261అర్జీలు

స్పందన కార్యక్రమంలో అర్జీలు స్వీకరిస్తున్న జెసి

**ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:** స్పందనలో వచ్చే సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం ఉదయం ప్రతి సోమవారం చిత్తూరు జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే స్పందన కార్యక్రమంలో డిఆర్‌ఓ ఎన్.రాజశేఖర్, జడ్పీ సీఈవో ప్రభాకర్ రెడ్డిలతో కలసి జిల్లా నలుమూలల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుంచి అర్జీలను స్వీకరించారు. మొత్తం 261అర్జీలు రాగా, ఇందులో శాఖల వారీగా అర్జీల వివరాలు ఇలా ఉన్నాయి. రెవెన్యూ శాఖకు సంబంధించి 166, హౌసింగ్ శాఖ 6, నగర పాలక సంస్థ 4, ఆర్ అండ్‌బి 1, ఎస్ఇ ఇరిగేషన్ 1, నేషనల్ హైవే 6, సిఇఓ జెడ్పీ 1, ఎక్సైజ్ శాఖ 1, మైన్స్ శాఖ1, డిఆర్‌డిఏ 1, పంచాయతీరాజ్ 2, పోలీసుశాఖ 8, జిల్లా ఎంప్లాయిమెంట్ 1, డిసిహెచ్ఎస్ 2, వైద్య మరియు ఆరోగ్య శాఖ 1, జిల్లా ఇండస్ట్రియల్ 1, ఎపిఎస్పిడిసిఎల్ (విద్యుత్ శాఖ) 1, పింఛన్లు, రేషన్ కార్డ్లు 57, అర్జీలు రావడం జరిగిందని తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులు, జిల్లా జాయింట్ కలెక్టర్, డిఆర్‌ఓకు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందన కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీల మీద తరచూ సమీక్షిస్తున్నారని అన్నారు. జిల్లా అధికారులు వచ్చిన అర్జీల మీద సత్వరం చర్యలు గైకొని పరిష్కరించాల్సిందిగా డిఆర్‌ఓ, జిల్లా అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 'స్పందన' వినతులకు అధిక ప్రాధాన్యత

**కమిషనర్**

**ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:** స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి అందే వినతులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ చెప్పారు. సోమవారం నగర పాలక కార్యాలయంలో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. నగరపాలక పరిధిలోని ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకున్నారు. స్పందన వినతులకు సంబంధించి సంబంధితశాఖ అధికారులు క్షేత్రస్థాయి విచారణ జరిపి సమస్యలు పరిష్కరించాలన్నారు. సోమవారం నాటి స్పందన కార్యక్రమంలో ఇంజనీరింగ్ 3, ప్రణాళిక శాఖ 1, ప్రజారోగ్య విభాగం 1 చొప్పున మొత్తం 5 వినతులు అందాయి. కార్యక్రమంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, ఎంహెచ్ఓ డాక్టర్ లోకేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

స్పందన కార్యక్రమంలో అర్జీలు స్వీకరిస్తున్న నగర కమిషనర్

# అంతర్రాష్ట్ర రహదారి మరమ్మతులు చేపట్టాలి

**తహశీల్దార్ కార్యాలయం ఎదుట అఖిలపక్షం నిరసన**

తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న అఖిలపక్షం నాయకులు

**ప్రజాశక్తి- యాదమరి:** చిత్తూరు - గుడియాత్తం అంతర్‌రాష్ట్ర జాతీయ రహదారి మరమ్మతులకు గురై నాలుగేళ్లు అవుతున్నా ప్రభుత్వం, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు ఏమాత్రం పట్టించుకోకపోవడం దారుణమని అఖిలపక్షం నేతలు అన్నారు. సోమవారం యాదమరి తహశీల్దార్ కార్యాలయం ఎదుట రోడ్డు మరమ్మతులు వెంటనే చేపట్టాలని, లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ చిట్టిబాబుకు, మండల అభివృద్ధి అధికారి శివరాజ్‌కు అఖిలపక్షం నాయకులు వినతిపత్రం సమర్పించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు మాట్లాడుతూ మండలంలోని జోడుచింతల నుంచి తమిళనాడు సరిహద్దు వరకు పాడైపోయిన రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల నుంచి హైవేల వరకు పాడైన రోడ్లను వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆదేశాలిచ్చినా గత నాలుగు సంవత్సరాలుగా జోడు చింతల రోడ్డుకు మరమ్మతులు చేపట్టలేదని ప్రశ్నించారు. ఈ రోడ్డు మార్గంలో మైనింగ్ లారీలు అత్యధికంగా తిరుగున్నాయని, దీంతో రోడ్డు మొత్తం గుంతలమయమై పాడైందని తెలిపారు. ఈ రోడ్డు మార్గంలో దాదాపు వంద గ్రామాలకు పైగా ఉన్నాయని ప్రజలు నిత్యం రాకపోకలు నిర్వహిస్తున్నారని అన్నారు. రోడ్డు మార్గం సరిగా లేకపోవడంతో నిత్యం, దుమ్ము, ధూళితో వాహనదారులు ఇబ్బందులకు గురైతున్నారని తెలిపారు. అంతేకాకుండా చిన్నపిల్లలు, వృద్ధులు సైతం అనారోగ్యం పాలై ఆసుపత్రులకు వేలాది రూపాయలు ఖర్చు పెడుతున్నారని తెలిపారు. ఈ మండలంలో ఉన్న ప్రజాప్రతినిధులు నిత్యం ఆ రోడ్డు మార్గంలో ప్రయాణిస్తున్నా ఏమాత్రం పట్టించుకోకపోవడం దుర్మార్గమని అన్నారు. ఇంటింటికీ జగన్ లాంటి కార్యక్రమాలు పెట్టినా ఎమ్మెల్యేలు పర్యటించినా ఈ రోడ్డుకు మరమ్మతులు చేపట్టకపోవడం సరైంది కాదని అన్నారు. తాగునీటి బోర్లు పాడైపోయినా, మౌలిక సదుపాయాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోకపోవడమే మండల అభివృద్ధి అని ప్రశ్నించారు. ఇప్పటికైనా జోడు చింతల రోడ్డును వెంటనే మరమ్మతులు చేపట్టాలని, లేకుంటే అఖిలపక్షం ఆధ్వర్యంలో పోరాటాన్ని ఉధతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి గంగరాజు, సిపిఐ జిల్లా కార్యదర్శి నాగరాజు, బిజెపి ఉపాధ్యక్షులు రామ్మూర్తి, జనసేన పార్టీ మండల అధ్యక్షులు బి.కుమార్, జనసేన ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, పలువురు అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

# 'తోతాపురి'కి నిర్ణయించిన ధరను కొనసాగిస్తాం

**డిప్యూటీ సీఎం కళత్తూరు నారాయణస్వామి**

**ప్రజాశక్తి - గంగాధరనెల్లూరు:** తోతాపురి మామిడికి ఇటీవల నిర్ణయించిన కిలో రూ.19ల చొప్పున రైతుల నుంచి తీసుకోవడానికి కొనసాగిస్తామని డిప్యూటీ సీఎం నారాయణస్వామి పేర్కొన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం కొట్రకోన కొట్రకోన దళితవాడ, కె.లక్ష్మిరెడ్డిపల్లి, గారంపల్లి, కొల్లావూరు, కొత్తూరు గ్రామాల్లో డిప్యూటీ సీఎం పర్యటించారు. అనంతరం సోమవారం విలేకరులతో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ మాజీ సీఎం ఎన్‌టి.రామారావు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను చంద్రబాబు నాయుడు సీఎం అయిన తర్వాత రేట్లు పెంచేసి తూట్లు పొడిచారని విమర్శించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆర్టీసీ వైస్ ఛైర్మన్ విజయానందరెడ్డి, పెనుమూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బండి కమలాకర్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కామసాని చిన్నమ్మరెడ్డి, కొట్రకోన సర్పంచ్ సుభాషిని శేఖర్, కొట్రకోన వైస్ సర్పంచ్ కుమార్ నాయుడు, ఎంపీటీసీ జయంతి సుధాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**పులివెందల తరహాలో నియోజకవర్గం అభివృద్ధి: డిప్యూటీ సీఎం**

**కార్వేటినగరం:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జీడీనెల్లూరు నియోజకవర్గాన్ని దత్తతకు తీసుకుని మరో పులివెందల తరహాలో అభివద్ధి చేస్తున్నాడని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి అన్నారు. సోమవారం మండల పరిధిలోని గాజులకండ్రిగ గ్రామానికి రూ.70లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి ఎంపీపీ లతబాలాజీ, రాష్ట్ర మహిళా నాయకురాలు కపాలక్ష్మి ఆధ్వర్యంలో భూమిపూజ నిర్వహించారు. ఈసందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ దళిత నియోజకవర్గాన్ని దత్తతకు తీసుకుని మారు మూల గ్రామాలకు కూడా కోట్లు వెచ్చించి సిసి రోడ్లు, బీటీ రోడ్లు ఏర్పాటు చేసిన ఘనత కూడా ఒక్క జగనన్నకే దక్కుతుందన్నారు. పేదలు ఆర్థికంగా ఎదగాలనే సంకల్పం ఉన్న జగనన్నను మరోసారి ఆదరిస్తే మరెన్నో పథకాలను అందుకో వచ్చని గుర్తుచేశారు. ఆద మరచి చంద్రబాబుకు ఓట్లు వేస్తే ఉన్న పథకాలు పోయి మళ్లీ చీకటి రోజులు వస్తుందన్నారు. నియోజకవర్గంలో కార్వేటినగరం మండలానికి కోట్ల రూపాయలు వెచ్చించి అభివద్ధి చేసి తన రుణాన్ని తీర్చుకున్నానని మంత్రి అన్నారు. అనంతరం ఎంపీపీ లత మాట్లాడుతూ గ్రామం ఏర్పడినప్పటి నుంచి కొన్ని దశాబ్దాల కాలంగా రోడ్డు సౌకర్యం లేకుండా ఇబ్బందులు పడుతున్న గ్రామానికి రూ.70లక్షలు మంజూరు చేసి గ్రామస్తుల కలలను నిజం చేసిన డిప్యూటీ సీఎం నారాయణస్వామి మరోసారి ఆదరించాలని పిలుపునిచ్చారు. కుల,మత, రాజకీయాలకు అతీతంగా జగనన్న నవరత్నాల పరకాలను అందిస్తున్నారని గుర్తు చేశారు. అలాగే గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈక్రమంలో భాగంగా సీసీ రోడ్డు నిర్మాణం చేసేందుకు భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. మండల పార్టీ కన్వీనర్ శేఖర్‌రాజు, మండల కోఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్ ధనంజయవర్మ, ఏఎంసీ వైస్‌ఛైర్మన్ గోపి, మాజీ ఏఎంసీ ఛైర్మన్ క్రిష్ణయ, ఎంపీడీఓ మోహన మురళీ, ఈవో మణి, కొండరాజు, నరసింహులు, సింగల్ విండో అధ్యక్షులు లోకనాథరెడ్డి చంద్రశేఖర్ రాజు, పురందర్, పలువురు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న డిప్యూటీ సీఎం

# విద్యుదాఘాతంతో రైతు మృతి

**ప్రజాశక్తి -సోమల:** పొలంలో పనులు చేస్తూ విద్యుదాఘూతానికి గురై ఓ రైతులు మరణించిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. హెడ్ కానిస్టేబుల్ నగేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సోమల దిగువవీధికి చెందిన లింగం రవీంద్రనాథ్ (54)కు నాలుగు ఎకరాల పొలం ఉంది. తన సొంత పొలంలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించే వారు. రోజు లాగానే ఆదివారం రాత్రి వ్యవసాయ పొలానికి నీరు పెట్టేందుకువెళ్లాడు. అయితే రాత్రి ఎంత సేపటికీ రాకపోవడంతో రవీంద్రనాథ్ భార్య సరస్వతమ్మ సోమవారం ఉదయం పొలం వద్దకు వెళ్లి చూడగా విద్యుత్ షాక్‌కు గురై మరణించి ఉండటాన్ని గుర్తించింది. దీంతో విషయాన్ని గ్రామంలోని కుటుంబ సభ్యులు, బంధువుల తెలిపి ఆపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పుంగనూరు ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి ఒక కొడుకు ఉన్నాడు. ప్రస్తుతం చెన్నైలో ఉద్యోగం చేసుకుంటున్నాడు.

# జిల్లాలో మూడేళ్లుగా సమృద్ధిగా వర్షాలు

**కలెక్టర్‌ను కలిసిన కేంద్ర జలశక్తి బృందం**

కలెక్టర్‌తో చర్చిస్తున్న జలశక్తి కేంద్ర బృందం సభ్యులు

**ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:** ఈనెల 22 నుంచి 24వ తేదీ వరకు జిల్లాలో కేంద్ర జలశక్తి బందం సభ్యులు సచిద్ర కుమార్ పట్నాయక్, సోమరేంద్ర సింగ్ పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్‌ను కేంద్ర బందం సభ్యులు కలిశారు. సోమవారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో కేంద్ర జలశక్తి బందం సభ్యులు కలెక్టర్‌ను కలసి జిల్లా నైసర్గిక స్వరూపం, వాతారవణ పరిస్థితులు, డ్వామా ద్వారా జరుగుతున్న పనుల పురోగతిపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గత మూడు సంవత్సరాలుగా వర్షాలు సమృద్ధిగా కురిసాయని, జలశక్తి అభియాన్ కింద 2023-24 యాక్షన్ ప్లాన్‌లో భాగంగా చేపట్టిన ఫారం పాండ్స్, ఎంఐ ట్యాంక్స్ క్యాటిల్ పాండ్స్, కమ్యూనిటీ సోక్ పిట్, బౌండరీ ట్రంచెస్, రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్, ప్లాంటేషన్ తదితర అంశాలపై చర్చించారు. కేంద్ర బందం సభ్యుల వెంట డ్వామా పిడి గంగాభవాని, ఆర్‌డబ్ల్యూఎస్ఎస్ఈ శంకర్‌బాబు, డిడి గ్రౌండ్ వాటర్ గోవర్ధన్ రెడ్డి, అడిషనల్ పీడీ ఉమావాణి, ఎపిడి సునీల్ కుమార్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

**క్షేత్రస్థాయి పర్యటనలో కేంద్ర జలశక్తి బృందం సభ్యులు**

కేంద్ర జలశక్తి బందం సభ్యులు మొదట తవణంపల్లి మండలం ఎంపీడీఓ కార్యాలయంలో రూఫ్‌లెవెల్ రీఛార్జ్ స్ట్రక్చర్‌ను, రీఛార్జ్ బోర్వెల్‌ను, అవెన్యూ ప్లాంటేషన్‌ను, చిన్న కమ్మపల్లి, వద్రంపల్లి పంచాయతీలో ఫారం పాండ్లను, మిట్టూరు గ్రామపంచాయతీలో వీరప్పరెడ్డిగారి చెరువులో జరుగుతున్న పనులను, ఐరాల మండలం వ్యాదగిరివారిపల్లిలో రూ.7.54 లక్షలతో పూర్తి అయిన అమత సరోవర్‌లో భాగంగా చేపట్టి పూర్తిఅయిన చెరువును పరిశీలించారు. తవణంపల్లి మండలంలో 31 మార్చి 2021 నుంచి ఇప్పటివరకు జలశక్తి అభియాన్ కింద 111పనులు చేపట్టినట్లు, ఐరాల మండలంలో 535పనులను చేపట్టినట్లు డ్వామా పిడి గంగాభవానీ వివరించారు. కేంద్ర బందం సభ్యుల వెంట ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ శంకర్ బాబు, డిడి గ్రౌండ్ వాటర్ గోవర్ధన్‌రెడ్డి, ఎపిడి సునీల్ కుమార్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## 31 లోపు ఇంటి నిర్మాణాలు ప్రారంభించాలి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: గృహాలు మంజూరై ఇంకా ఇంటి పనులు మొదలుపెట్టనివారు ఈనెల 31వ తేదీ లోగా బేస్‌మెంట్ వేసుకోవాలని, లేకుంటే వారి ఇంటి పట్టాను రద్దు చేసి అర్హులైన వారికి మంజూరు చేస్తామని కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ నుంచి జెసి పి.శ్రీనివాసులు, డీఆర్వో రాజశేఖర్‌తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గృహనిర్మాణం, జగనన్నకు చెబుదాం, స్పందన, గ్రామవార్డు సచివాలయాల ద్వారా అందుతున్న సేవలు, ఏపీ సేవలు, రీసర్వే, ఖరీఫ్ గ్రౌండ్, ఉపాధి హామీ, పాఠశాలల్లో నాడు-నేడు, వసతి గృహాల్లో తాగునీరు, మరుగుదొడ్ల సంబంధించి జిల్లా అధికారులు, డివిజన్ అధికారులు, ఆర్డీవోలు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంఈఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జెడ్పీ సీఈవో ప్రభాకర్‌రెడ్డి, డిఆర్‌డిఎ పిడి తులసి, డీఈఓ విజయేంద్ర రావు, సర్వశిక్ష అభియాన్ పిఓ వెంకట రమణారెడ్డి, సాంఘిక సంక్షేమశాఖ డీడీ రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

## జలకంఠేశ్వరుని సేవలో జడ్పీ ఛైర్మన్

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: మండలంలోని మొగిలి గ్రామంలో శ్రీ కామాక్షి సమేత మొగిలేశ్వర స్వామి అనుసంధానమైన దేవరకొండలో జలకంఠేశ్వర స్వామిని సోమవారం జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు ప్రత్యేక స్వాగతం ఏర్పాట్లు చేసి స్వామి దర్శనం గావించారు. అనంతరం దేవరకొండ జలకంఠేశ్వర స్వామికి రావడానికి దారి సమస్య ఉందని దీనిని పరిష్కరించాలని ఆలయ నిర్వాహకులు నాగరాజా జడ్పీ ఛైర్మన్‌కు విన్నవించారు. అనంతరం జడ్పీ ఛైర్మన్ సానుకూలంగా స్పందించి దీనికి తగిన ప్రతిపాదనలు తయారు చేసి పంపాలని ఎంపీడీఓ హరి ప్రసాద్ రెడ్డికి తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సోమశేఖర్, మాజీ సర్పంచ్ దొరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగువారి ఆత్మగౌరవానికి వందేళ్లు

ప్రజాశక్తి-నగరి: తెలుగువారి ఆత్మగౌరవానికి వందేళ్లు పూర్తి అయ్యాయని, నందమూరికి భారతరత్న ఇవ్వాలని పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రమేష్ బాబు డిమాండ్ చేశారు. సోమవారం నగరి మున్సిపాలిటీ ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా నగరి బస్టాండ్ సర్కిల్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి పుష్పాలను చల్లి నివాళులర్పించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రమేష్ బాబు, జిల్లా టిఎన్టియుసి అధికార ప్రతినిధి జ్యోతి నాయుడు, దేశమ్మ ఆలయ మాజీ ఛైర్మన్ కృష్ణారెడ్డి, రాష్ట్ర టిఎన్టియుసి కార్యదర్శి బాలాజీ, గుణశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు

ప్రజాశక్తి-సోమల: మండల కేంద్రమైన సోమల గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమంలో భాగంగా ఆదివారం గ్రంథాలయ అధికారి రామకష్ణ ఆధ్వర్యంలో చిన్నారులకు చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. ఈ శిబిరంలో రోజూ విద్యార్థులకు ఏదో ఒక విభాగంలో పోటీలను నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా చిన్నారులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులను, పాల్గొన్న వారికి మిఠాయిలను పంచిపెట్టినట్టు గ్రంథాలయ అధికారి తెలిపారు.

## దుర్యోధన వధతో ముగిసిన మహాభారత యజ్ఞం

ప్రజాశక్తి-సోమల: సోమల పంచాయతీ భారతం మిట్టలో గత 18 రోజులుగా నిర్వహించిన మహాభారత యజ్ఞం ఆదివారం సాయంత్రం దుర్యోధన వధతో ముగిసింది. ఇదే క్రమంలో ఆదివారం దుర్యోధన వధ తిలకించడానికి వచ్చిన ప్రజలతో మహాభారత యజ్ఞ ప్రాంగణం నిండిపోయింది. అనంతరం హరికథ కాలక్షేపాన్ని నిర్వహించారు. మహాభారత యజ్ఞం నిర్వహణకు ఇరికిపెంట పంచాయతీ ఎంపీటీసీ హరినాథ్ రూ.20వేల విరాళాన్ని భారతం నిర్వాహకులకు ఇచ్చారు.

## ప్రభుత్వ పనితీరుకు వన్నెతెచ్చిన వాలంటీర్లు

ప్రజాశక్తి-కార్వేటినగరం: ప్రభుత్వ పనితీరుకు వాలంటీర్లు వన్నె తెచ్చారని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. సోమవారం మండల పరిధిలోని డీఎం పురం, కొటార్వేడు సచివాలయ పరిధిలో సేవలు అందిస్తున్న వాలంటీర్లను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కుమార్తె, రాష్ట్ర మహిళా నాయకురాలు కపాలక్ష్మితో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పేదల కన్నీళ్లు తుడిచి సంక్షేమాన్ని ప్రతి ఇంటి ముంగిటకూ తీసుకెళ్లి నిస్సహాయ స్థితిలో ఉన్న అవ్వ, తాతలకు పింఛన్లు అందిస్తూ ప్రభుత్వ పథకాలకు వన్నెతెచ్చి పెడుతున్న వాలంటీర్ల వ్యవస్థకు ఎంత చేసినా రుణం తీర్చుకోలేనిదని కొనియాడారు. అనంతరం కపాలక్ష్మి మాట్లాడుతూ వాలంటీర్ల బాధ్యత తీసుకున్న వారంతా యువ సైనికుల్లా, సేవా వారధుల్లా నూతనోత్సాహంతో ముందుకు సాగుతున్నారన్నారు. అనంతరం వాలంటీర్లు మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న సత్కారాలతో మా బాధ్యత మరింత పెరిగిందన్నారు. మండల పార్టీ కన్వీనర్ శేఖర్‌రాజు, సర్పంచ్‌లు శీలారాణి, తులసి, వెంకటేష్, ధనంజయవర్మ, మండల కోఆప్షన్ మెంబర్ ప్రభాకర్‌రెడ్డి, ఎంపీటీసీ విమల, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గాలీవానతో రైతులకు నష్టం

ప్రజాశక్తి-సోమల: మండలంలో ఆదివారం సాయంత్రం కురిసిన భారీ వర్షం, వీచిన ఈదురుగాలులకు ఈ ప్రాంతంలోని ఐదు పంచాయతీలలో వందల ఎకరాలలో మామిడి పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. కందూరు, తమ్మినాయుని పల్లి, కామిరెడ్డివారి పల్లి, వల్లిగట్ల, నెల్లిమంద పంచాయతీలలో మామిడి రైతులు గాలి వాన సృష్టించిన బీభత్సానికి కోలుకోలేని పరిస్థితి ఏర్పడినట్లు సమాచారం. ఒక్క కందూరు పంచాయతీలోని 150 ఎకరాలలో మామిడి పంటకు ఈదురుగాలుల వల్ల నష్టం వాటిల్లినట్టు మిగిలిన నాలుగు పంచాయతీలలో రమారమి రెండు వందలకు పైగా ఎకరాలలో తీవ్ర నష్టం వాటిలిందని కాయలు నేలరాలిపోవడంతో వాటిని అయిన కాడికి అమ్ముకోవాల్సి వచ్చిందని రైతులు ఆవేదనతో తెలిపారు.

# పట్టు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

ప్రజాశక్తి-పలమనేరు: పట్టు రైతులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని పలమనేరు నియోజకవర్గంలోని పట్టు రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అందులో భాగంగా సోమవారం పట్టు రైతులు డిమాండ్ల సాధనకు పట్టణ సమీపంలోని సిల్క్ ఫారం నుంచి భారీ ర్యాలీ నిర్వహించి స్థానిక నెహ్రూ విగ్రహం వద్ద రోడ్డుపై బైఠాయించి నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టు రైతులను ఉద్దేశించి పట్టు రైతు సమైక్య నాయకులు గురుమూర్తి శెట్టి, ఏపి రైతు సంఘం జిల్లా నాయకులు ఉమాపతి నాయుడు మాట్లాడుతూ ఎంతో శ్రమించి మల్బరీ తోటలను పోషించి గూళ్ళు తయారు చేసే మార్కెట్‌లోని దళారుల దగ్గర మోసపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రూ.లక్షలు వెచ్చించి పంట చేసే గిట్టుబాటు ధర లేక తక్కువ ధరలకు అమ్మి నష్టపోతున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇస్తున్న రూ.50 ఇన్సెంటివ్ చాలడంలేదని మరికొంత అదనంగా పెంచాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వాలు పలమనేరు నియోజకవర్గంలో ఎక్కువ శాతం మల్బరీ తోటలు పెంచారని ప్రశంసించినప్పుడు తమ షెడ్లను కాల్చేసి ఆ గుర్తింపును చెదరగొట్టారన్నారు. సబ్సిడీ ద్వారా పట్టు రైతులకు పరికరాలతోపాటు ప్రోత్సాహం కల్పిస్తామని చెప్పిన ప్రభుత్వాలు వాటిని అమలు పరచడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. 2019 నుంచి ప్రభుత్వం ద్వారా పట్టు రైతులకు రావాల్సిన ఇన్సెంటివ్ రావడంలేదని ఈ విషయంపై అనేకసార్లు అధికారులు, నాయకుల దృష్టికి తీసుకెళ్లినా స్పందించకపోవడం బాధాకరమన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నతో పాటు పట్టు రైతన్నలు కూడా వెన్నుముక లాంటి వారేనని చెప్పిన నాయకులు ఆ రైతుల పట్ల చిన్నచూపు చూస్తున్నారని మండిపడ్డారు. పట్టు రైతు బోర్డును అధికారులు, నాయకుల వద్దకు తీసుకెళ్తే చేస్తాం, చూస్తాం అంటారే గాని చేసింది ఏమీ లేదని, ఇప్పటికైనా తమ డిమాండ్ల సాధనకు ఇలా రోడ్డు పైన పడాల్సి వస్తుందని ఈ హెచ్చరించారు. ప్రభుత్వం, అధికారులు స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని పట్టు రైతులు పాల్గొన్నారు.

## మామిడి తోటలపై ఏనుగుల దాడులు

ప్రజాశక్తి-సోమల: సదుం మండలం చెరుకువారి పల్లి పంచాయతీ పోతుంవారి పల్లి, కుమ్మరపల్లి తదితర ప్రాంతాలలోని అటవీ సమీప మామిడి తోటలలో ఏనుగుల గుంపు ఆదివారం రాత్రి సంచరించి మామిడి కొమ్మలు, డ్రిప్, పివిసి పైపులు ధ్వంసం చేసి తీవ్ర నష్టాన్ని కలిగించినట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వీఆర్ఓ పురుషోత్తం ప్రజాశక్తికి తెలిపిన వివరాల మేరకు.. వి. నాగరాజు, ఆదిలక్ష్మి, వెంక టేష్, నరసింహులు అనే రైతులకు చెందిన మామిడి తోటలపై 15 నుంచి 20 ఏనుగుల గుంపు దాడి చేసి కొమ్మ లు విరిచి, కాయలను నేలపాలు చేయడం, పివిసి పైపులను ధ్వంసం చేయడం చేశాయని రైతుల వద్ద నుండి వివరాలు సేకరించి నివేదికలను సిద్ధం చేస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ ప్రాంతంలో నిత్యం ఏనుగులు సంచరిస్తూ పంట పొలాలపై, తోటలపై దాడులు చేస్తూ రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నాయి. రాత్రి వేళలో రావడం పంటలను ధ్వంసం చేయడం తిరిగి సమీప అటవీ ప్రాంతాల్లోకి వెళ్లిపోవడం జరుగు తోందని ఏనుగుల బారి నుంచి శాశ్వత పరిష్కారాన్ని చూపించాలని రైతులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

రామకుప్పం: మండలంలోని ఎస్ గొల్లపల్లి గ్రామ శివార్లలోని మామిడి తోటలపై ఏనుగులు గుంపు దాడి చేసి బీభత్సం సష్టించాయి. ఆదివారం రాత్రి గ్రామానికి చెందిన గంట్లప్ప, కష్ణమూర్తికి చెందిన మామిడి తోటల ఏనుగు పడి మామిడి కాయలతోపాటు కొమ్మలు విరిచి నష్టం కలిగించాయి. ఇప్పటి పాలక యంత్రాంగం సక్రమమైన చర్యలు తీసుకొని ఏను గులు పంటల పైకి రాకుండా నివారణ చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. అదేవిధంగా తమకు పంటల నష్టపరిహారం చెల్లించాలని బాధిత రైతులు కోరారు.

## ఆర్అండ్‌బీ అధికారుల నిర్లక్ష్య వైఖరి నశించాలి

ప్రజాశక్తి-నగరి: మున్సిపాలిటీ పరిధిలోని కుశస్థలి నదిలో వర్షపు నీటి ఉధృతికి కొట్టుకుపోయిన రోడ్డు నిర్మాణం పూర్తి చేయడానికి స్థానిక ఎమ్మెల్యే, మంత్రి చొరవ తీసుకోవాలని సిపిఐ నగరి నియోజకవర్గం కార్యదర్శి కోదండయ్య, పట్టణ నాయకులు భాష డిమాండ్ చేశారు. సుమారు మూడు సంవత్సరాల క్రితం అధిక వర్షాలు పడటంతో ప్రధాన రోడ్డు నీటి ప్రవాహంలో రోడ్డు పూర్తిగా మరమ్మతులకు గురైంది. ఆర్ అండ్ బి అధికారులకు తెలిసినా కనీసం స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. ఇది తిరుపతి నుంచి చెన్నై, కాంచీపురం పాండిచ్చేరి వయా నగరి ద్వారా ప్రధాన రహ దారిగా ఉందన్నారు. ఈ రోడ్డుకు ఇరువైపులా ఇసుక తోడేయ డంతో అధిక వర్షపు నీటితో రోడ్డు మరమ్మతులకు గురైంద న్నారు. రోడ్డు నుంచి 300 మీటర్ల వరకు ఇసుక తోడకూడదని ప్రభుత్వం నిబంధనలు చెబుతున్నా స్థానిక అధికారులు మాత్రం స్పందించకపోవడంతో రోడ్డు మరమ్మతుకు గురైందని, దీంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. రోడ్డును బాగుచేయకపోతే సిపిఐ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ నాయకులు బాషా, ధామ్, రెడ్డి శేఖర్, మురళి, ఎఐటియుసి నాయకులు సిరవుద్దిన్, అలీ, రాజేంద్ర, నరసింహ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాబ్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికీ పనులు కల్పించాలి

ప్రజాశక్తి-పాలసముద్రం: మండల పరిధిలోని ఉపాధి హామీ పథకంలో ఇచ్చిన జాబ్ కార్డ్ ఉన్న కుటుంబానికి వంద రోజులు పనులు కల్పించే బాధ్యత ఉపాధి సిబ్బందిపై ఉందని ఏపీఓ అనూష తెలిపారు. సోమవారం మండలంలోని ఆముదాల, బాలకష్ణపురం, నరసింహపురం గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనిని క్షేత్రస్థాయిలో ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఏపీఓ అనూష మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ కులాలకు చెందిన ప్రతి కుటుంబానికి జాబ్ కార్డు మంజూరు చేసి పనులు తప్పక ఇవ్వాలని తెలిపారు. ఉపాధి హామీ పథకంలో చేస్తున్న పనులు నాణ్యతగా చేయాలని, కూలీలకు గిట్టుబాటు కలిగేలా మార్కింగ్ ఇచ్చిన తర్వాతనే కూలీలను పనిలోకి పంపాలని హెచ్చరించారు. మాస్టర్‌లో కొట్టు పెట్టకుండా హాజరు నమోదు చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. మేట్ల సహాయంతో రెండు ఫోటోలు ఆన్లైన్లో అప్డేట్ చేసినప్పుడే బిల్లులు సక్రమంగా వస్తాయని తెలిపారు.

## అరాచక పాలనకు అంతిమ రోజులు: టిడిపి

ప్రజాశక్తి-రామకుప్పం: రాష్ట్రంలో అరాచక పాలన, దౌర్జన్యాలు, అక్రమ కేసులతో ప్రజలు విసిగిపోయారని వైసిపి పాలనను తరిమికొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మునిరత్నం, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మునస్వామి, మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి, కార్యదర్శి నరసింహులు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని రాజుపేట, బైపరెడ్లపల్లి, బల్ల గ్రామాల్లో రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమంలో భాగంగా రచ్చబండ గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపితోనే రాష్ట్ర అభివద్ధి సాధ్యమని, వైసీపీ పాలనలో రాష్ట్ర అభివద్ధి కుక్కలు చింపిన విస్తరిగా తయారైందన్నారు. కార్యక్రమంలో పత్ర నారాయణ, మండల తెలుగు యువత అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విశ్వనాథ్, వెంకటాచలం, మహమ్మద్ రఫీ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## విస్తృతంగా 'మేరీ లైఫ్' కార్యక్రమాలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: పర్యావరణ పరిరక్షణలో భాగంగా 'మేరీలైఫ్" కార్యక్రమాలను నగరంలో విస్తతంగా నిర్వహిస్తున్నట్లు నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ చెప్పారు. జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని 'మేరీలైఫ్' కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణ కోసం ప్రజలను భాగస్వాములను చేస్తూ వివిధరకాల కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఒక్కొక్క రోజు ఒక్కొక్క అంశంతో క్షేత్రస్థాయిలో వార్డు కార్యదర్శులు కార్యక్రమాల నిర్వహిస్తూ, ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని వివరించారు. సోమవారం నగరంలో అన్ని వార్డు సచివాలయాల పరిధిలో స్థానికంగా, సీజనల్‌గా లభించే ఆహారపదార్థాలు, పండ్ల ఉపయోగాలను వివరించారు. విద్యుత్ ఆదా చేయడం, నీటిని పొదుపు చేయడం, వంటి అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. జూన్ 5వ తేదీ వరకు కార్యక్రమాలు కొనసాగుతాయని కమిషనర్ తెలిపారు.

## ఉచిత కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-యాదమరి: కంటి వెలుగు కార్యక్రమానికి విశేష స్పందన వచ్చినట్లు ఆప్తాలమిక్ అసిస్టెంట్ మంజువాని తెలి పారు. సోమవారం యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరి ధిలోని మారుమూల గ్రామమైన కొటాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అవ్వ, తాత కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి విశే ష స్పందన లభించిందని ఆప్తాలజి అసిస్టెంట్ మంజువాణి తెలిపారు. ఉదయం నుంచి ఈ కార్యక్రమానికి 61 మంది వద్ధులు హాజరై కంటి పరీక్షలు చేసుకున్నారన్నారు. వీరిలో కొంతమందికి కంటి అద్దాలు, మరి కొంతమందికి కంటిలో ఏర్పడిన పొరను తొలగించి దష్టి లోపాన్ని సవరిస్తామని మంజువాణి తెలిపారు. ఎంఎల్‌హెచ్‌పి దివ్యశ్రీ, మహిళా ఆరోగ్య కార్యకర్త శైలజ, ఆశాలు కళావతి, మీరా పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలపై అవగాహన పెంచుకోవాలి

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: స్థానిక సమస్యలపై అవగాహన పెంచుకోవాలని సీఐ నరసింహారెడ్డి అన్నారు. సోమవారం పోలీస్‌స్టేషన్లో సచివాలయ జిఎంఎస్‌కెలతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవుల దృష్ట్యా గ్రామాల్లో డోర్‌లాక్ ఇండ్లను గుర్తించాలని నూతన వ్యక్తులను విచారించి వారి సమాచారాన్ని సేకరించాలని, గ్రామంలో జరుగు గంగ జాతర విషయాలు స్థానిక పోలీస్ స్టేషన్లో తెలియజేయాలన్నారు. గ్రామాల్లో ఎటువంటి అసంఘటిత కార్యక్రమాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత గ్రామ సంరక్షకురాలుదే అని దీనిని తూచా తప్పక పాటించాల న్నారు. మహిళా హెడ్ కానిస్టేబుల్ లలిత, సచివాలయ జిఎంఎస్కేలు పాల్గొన్నారు.

## స్పందన అర్జీకి పరిష్కారమేది..?

ప్రజాశక్తి-వెదురుకుప్పం: జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్పందనలో ఇచ్చిన అర్జీకి పరిష్కార మార్గం చూపి.. స్పందించరా..! అని వెదురుకుప్పం తహశీల్దార్ పుల్లారెడ్డిని గ్రామస్తులు ప్రశ్నించారు. ఇందుకు సంబంధించి వారు చెప్పిన వివరాలు.. మండలంలోని మాంబేడు గ్రామంలో కొత్తచెరువు ఉంది. ఈ చెరువుకు మొరవ కాలువ ఉంది. ఈ కాలువ టీకేయం పురం పంచాయతీ చెంజీ వెంకటరెడ్డి చెరువు వరకు వస్తుంది. ఈ కాలువను అదే గ్రామానికి చెందిన రైతులు ఆక్రమించుకున్నారు. ఈ ఆక్రమణలను తొలగించాలని రెండు వారాల క్రితం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్పందనలో అర్జీలు ఇచ్చారు. అనంతరం వెదురుకుప్పం తహశీల్దారుకు ఫిర్యాదు చేశారు. అయినా రెవెన్యూ వారు ఆక్రమణలు తొలగించలేదని, ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదని, మరలా గ్రామస్తులు సోమవారం వినతి పత్రాన్ని అందించి, ఆక్రమణలను తొలగించాలని కోరారు. రెవెన్యూ వారి తీరు ఇలానే ఉంటే న్యాయం కోసం నిరసనలు చేపడతామని వారు మీడియాకు తెలిపారు.

న్యాయం చేస్తాం...: మాంబేడు గ్రామం కొత్తచెరువు మొరవ కాలువ ఆక్రమణలపై గ్రామస్తులు ఇచ్చిన అర్జీ సంబంధిత విఆర్‌ఓకి పంపడం జరిగింది. విచారించి న్యాయం చేస్తాం. -పుల్లారెడ్డి తహశీల్దార్

## ఇష్టంతో పనిచేస్తే విజయం

ప్రజాశక్తి-నగరి: లక్ష్యసాధనకు ఇష్టంతో పనిచేస్తే విజయం తథ్యం అని పినాకా నిర్వాహకులు బి.యాదగిరి ఐఆర్ఎస్ అన్నారు. నగరి పట్టణంలో పినాకా ద్వారా నిర్వహిస్తున్న ఉచిత శిక్షణా తరగతులను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన తరగతులకు హాజరైన వారితో మాట్లాడుతూ జీవన నైపుణ్యాలు, లక్ష్యాల ఎంపికపై అవగాహన ఏర్పరిచారు. కేర్‌గైడెన్స్, సివిల్ సర్వీస్ పరీక్షలపై సమగ్ర అవగాహన కల్పించారు. వివిధ ఉదాహరణలతో లక్ష్యాలను ఏ విధంగా సాధించాలో అభ్యర్థులను ఉత్తేజ పరిచారు. ప్రతి ఒక్కరూ ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకొని ఆ లక్ష్య సాధనకు ఇష్టంతో పనిచేస్తే ఖచ్చితంగా విజయం సాధించవచ్చన్నారు.

## గ్రంథాలయం తనిఖీ

ప్రజాశక్తి-గంగవరం: శాఖా గ్రంథాలయంలో నిర్వహించుచున్న వేసవి శిక్షణ శిబిరాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి లావణ్య సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ నైనారు మధుబాల ఆదేశాల మేరకు వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులకు ఉపయోగపడే వివిధ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. వాటిలో భాగంగా స్పోకెన్ ఇంగ్లీష్, డ్రాయింగ్, చెస్, క్యారం బోర్డు, యోగా, మెడిటేషన్, మ్యూజికల్ ఫ్యాన్స్ వివిధ రకాల వినోద కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నది. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి విద్యార్థులను వారు నేర్చుకున్న వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ శిబిరంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వినియోగించుకోవాలని కోరారు. గ్రంథాలయ అధికారి బి. శ్రీకాంత్ రెడ్డి, పాఠకులు పాల్గొన్నారు.

## సెలవుల్లో సరదాగా సమ్మర్ క్యాంప్

ప్రజాశక్తి-నగరి: సెలవుల్లో ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు ప్రభుత్వం నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటున్నారు. సెలవుల్లో సరదాగా సమ్మర్ క్యాంప్‌లో పాల్గొంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్యాంప్ నిర్వహణకై సమగ్ర శిక్ష అభియాన్ ద్వారా రూపొందించిన పుస్తకం ఉపయోగించి స్థానిక దక్షిణం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో కత్యాలు చేయిస్తున్నారు. పుస్తకంలోని సామెతలు, పొడుపు కథలు, పదసంపద, మైండ్ మ్యాపింగ్, కథలు, సంభాషణలు, ఆలోచించండి అర్థం చేసుకోండి గణిత కత్యాలు, వర్కుషీట్లు, ఫన్ క్యాలెండర్ లాంటివి విద్యార్థుల సజనాత్మకశక్తి పెంపొందిస్తుందని ప్రధానోపాధ్యాయులు కుప్పరాజు తెలిపారు. ప్రాథమిక స్థాయి విద్యార్థులు కూడా ఇలాంటి సమ్మర్ క్యాంప్ నిర్వహణ వల్ల నేర్చుకున్న అంశాలను గుర్తుంచుకుంటారన్నారు.

## సిమెంట్ రోడ్ల నిర్మాణం ప్రారంభం



ప్రజాశక్తి-రామకుప్పం: మండల కేంద్రం, మేజర్ గ్రామ పంచాయతీ అయిన రామకుప్పంలోని పలు వీధులలో సిమెంట్ రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు సర్పంచ్ మురళి తెలిపారు. సోమవారం దిగువ వీధిలో రూ.4.90 లక్షలతో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేసి ప్రారంభించారు. ఏళ్ల తరబడి గ్రామంలోని పలు వీధులలో రోడ్లు బాగాలేక ప్రజలు రాక పోకలకు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవలే ఎమ్మెల్సీ భరత్ నేతత్వంలో సర్పంచ్ మురళి, పలువురు వైసీపీ నేతలు జిల్లా కలెక్టర్‌ను కలిసి సమస్యను పరిష్కరించాలని కోరగా, కలెక్టర్ సైతం సానుకూలంగా స్పందించారు. దీంతో గ్రామంలో ఇబ్బందిగా ఉన్న వీధులకు సిమెంట్ రోడ్లు వేయటానికి పూనుకోవడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో తజ్జు, ప్రసాద్, అప్పీ, వెంకటాచలం, అబ్దుల్, గోపి, శంకర్, నటరాజ్, బాబు, నారాయణ రెడ్డి, వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయాధికారుల సలహాలు పాటించాలి



ప్రజాశక్తి-సోమల: ఖరీఫ్ సాగులో అధిక దిగుబడులు సాధించాలంటే రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటించి లో దుక్కులు, విత్తన శుద్ధి చేసుకుని సాగు చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని జిల్లా వనరుల కేంద్ర వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రసన్న కోరారు. సోమవారం మండలంలోని ఇరికిపెంట రైతు భరోసా కేంద్రం లో రైతులతో సమావేశం ఏర్పాటు చేసి రైతులకు సూచనలు అందజేశారు. గ్రామ వ్యవసాయ సహాయకులు కిషోర్, రైతులు పాల్గొన్నారు.

## నేరాలు-ఘోరాలు

### రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలంలోని బలసలగుంట గ్రామానికి చెందిన లక్ష్మయ్య కుమారుడు ఎస్ చంద్రశేఖర్ (27) తిరుపతి సమీపంలో ఫ్లై ఓవర్ దగ్గర మృతి చెందారు. సోమవారం గ్రామస్తుల వివరాల మేరకు.. మృతుడు తిరుపతి రిలయన్స్ ట్రెండ్స్‌లో పని చేస్తున్నాడు. మృతుడు, తనతోపాటు పనిచేస్తున్న మల్లికార్జున ఇద్దరూ కలిసి స్కూటర్‌లో వెళుతుండగా లక్ష్మీపురం సర్కిల్ దగ్గర నూతనంగా నిర్మించిన గరుడ వారధిపైన ప్రమాదం జరగడంతో చంద్రశేఖర్ అక్కడికక్కడే మృతి చెందారు. మల్లికార్జునకు తీవ్రగాయాలు కావడంతో అంబులెన్స్‌లో రుయా హాస్పిటల్‌కి తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు.

### యువకుడు...

ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: విద్యుత్ తాఘాతానికి గురై బీహార్ యువకుడు మతి చెందిన ఘటన ఆదివారం మండలంలో చోటుచేసుకుంది. వివరాలు.. ఎస్ఆర్ పురం మండలంలోని డిఆర్‌డిఎ బీహార్ రాష్ట్రం, వైశాల్య మండలం పరిధి గ్రామానికి చెందిన పరదేశి రాజ్కర్ (40) విద్యుత్ పనులు చేస్తుండగా అనుకోకుండా విద్యుత్ షాక్ తగిలి మండల కేంద్రమైన ఎస్ఆర్ పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసు కెళ్లారు కానీ అప్పటికే మతి చెందినట్లు వైద్యులు నిర్ధారిం చారు. మతుని సోదరుడు తిలదకుమార్ రామ్ ఫిర్యాదు మేరకు ఎస్ఆర్ పురం ఎస్సై షేక్షావలి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

### పిడుగు పడి రెండు ఆవుల మృత్యువాత

ప్రజాశక్తి-నగరి: మండలంలో సోమవారం మధ్యాహ్నం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. పిడుగుపాటుకు మండలం లోని ఎం.కొత్తూరు గ్రామంలో భూషణమ్మ అనే మహిళా రైతుకు చెందిన రెండు ఆవులు మృతి చెందాయి. వర్షంతో పాటు పిడుగు పడటంతో ఆవులను మేపుకోవడానికి వెళ్లిన భూషణమ్మ కళ్ళెదుటే రెండు ఆవులు మృత్యువాత పడ్డాయి. ఒక్కో ఆవు సుమారు రూ.70 వేలు మతింపు చేస్తుందని బాధితురాలు తెలిపింది. ఆమె సమాచారం మేరకు స్థానిక వీఆర్వో సంఘటనా స్థలానికి చేరుకుని ఆవులను పరిశీలించి వివరాలు నమోదుచేసుకున్నారు. ఉన్నతాధికారులకు సమాచారం అందిస్తానని తెలిపారు.

## కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టుల ధర్నా

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఇటీవల జర్నలిస్టులపై చోటు చేసుకుంటున్న దాడులను నిరశిస్తూ సోమవారం కలెక్టరేట్ ఎదుట ప్రెస్ క్లబ్ నేతృత్వంలో జర్నలిస్టులు ధర్నా నిర్వహించారు. ప్రతికా స్వేచ్ఛను కాపాడాలంటూ నినాదాలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతి చేశారు. ప్రెస్‌క్లబ్ కార్యదర్శి అశోక్‌కమార్, కార్యవర్గ సభ్యులు మహేష్, కమిటీ సభ్యులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## పిల్లలకు మంచి విద్యను అందించాలి

ప్రజాశక్తి-వెదురుకుప్పం: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెదురుకుప్పంలో స్కూల్ అసిస్టెంట్ తెలుగు ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తూ పదోన్నతిలో హై స్కూల్ ప్లస్‌లో, ప్లస్ వన్, ప్లస్ టు తరగతులు బోధించుటకు వెళుతున్న ఉపాధ్యాయులు దొడ్డ ఉమా మహేశ్వర్, బండి ప్రభాకర్ రెడ్డి లను సోమవారం అభినందిస్తూ రిలీవ్ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాటాడుతూ.. వెళుతున్న చోటులో పిల్లలకు గుణాత్మక విద్యను అందించాలని, వారి అభివద్ధికి తోడ్పడాలని కోరారు. బండి ప్రభాకర్ రెడ్డి ఎస్ఆర్ పురం మండలంలోని 49 కొత్తపల్లిమిట్ట హైస్కూల్ ప్లస్‌లో పీజీ ఉపాధ్యాయుడు చేరినందుకు అక్కడి ప్రధానోపాధ్యాయురాలు బండి లలిత కుమారి శుభాభినందనలు తెలియజేశారు. దొడ్డ ఉమామహేశ్వర్ ఆర్‌సి పురంలోని కమ్మ కండిక హైస్కూల్ ప్లస్‌లో పిజిటిగా నియమితులయ్యారని ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

**IN THE COURT OF THE PRINCIPAL SUBORDINATE JUDGE, HOSUR**

**O.S.No. 30 /2021**

**Meenakshi,** D/o. (Late) Bhaskar Raj
W/o. (Late) Venkatramanswamy,
Plot No.4 Natchatra Homes,
Near Zee School, Pathalapalli Vill & Po,
Hosur Taluk,
Krishnagiri District, **..Plaintiff**

**//Versus//**

**1.Roopa,** D/o. (Late) Bhaskar Raj,
W/o. Neelakanda Moorthy,
D.No.2-6-16, Maruthi Nagar,
Korlagunta Thirupathi (Urban)
Chittoor , Andhra Pradesh

**2.Jalajamma,** D/o.(Late) Bhaskar Raj,
W/o. Chandra Mouli,
D.No.6-61 Main Road, Korlagunta,
Anantapur, Andhra Pradesh

**3.Geetha,** D/o.(Late) Bhaskar Raj,
W/o. G.Lakshmaih Purushothom
D.NO.12-5-536, A.K.D. Nagar, Thirupathi,
Andhra Pradesh **..4 to 6 defendants**

**NOTICE**

The plaintiff has filed that above suit for partition and to declare the fraudulent documents of defendants as Null and Void in the above case is posted on 7.7.2023 for your appearance on that day defendants 4 to 6 of you are appear directly through counsel fauling which the above case will be decided on merits in your absence.

**S. SARAVANAN, B.E.,B.L.,**
**Advocate, Hosur - 635109**